1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

బైపీసీ విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో చదువుతున్న బైపీసీ విద్యార్థులకు శనివారం కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రణవ్, పల్మనాలజిస్ట్ డాక్టర్ నితిన్ కుమార్ రెడ్డి చే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణవ్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సీపీఆర్ గురించి గుండెకు సంబంధించిన విషయాల గురించి విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఆహార పదార్థాల గురించి మరియు విద్యా ర్థులు తీసుకునే ఒత్తిడి గురించి వివరించారు కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మనకు జన్మనిచ్చేది అమ్మ పునర్జన్మ నిచ్చేది డాక్టర్ అని డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రజలకు కనిపించే దైవం డాక్టర్ అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి గారు జువాలజీ హెచ్ ఓడి షాకీర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని నిర్మూలించాలి

నవతెలంగాణ- హన్వాడ



గ్రామాలలో అంటరానితనాన్ని రెండు గ్లాసుల విధానాన్ని నిషేధించాలని డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్ సూచించారు.శనివారం మండల పరిధిలోని తిరుమల గిరిలో పౌర హక్కుల దినాన్ని నిర్వహి ంచారు. ఈసందర్భంగా గ్రామంలో హొటళ్లలోరెండు గ్లాసుల విధానాన్ని పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు.గ్రామాలలో కలిసి మెలిసి ఉండా లన్నారు.వివక్షత చూపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దళితులను దేవాలయాల్లో ప్రవేశం లేకుండా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య మునయ్య చెన్నారెడ్డి రాంరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ మున్సిపాలిటీని పార్టీలకు అతీతంగా అందరం కలిసి కట్టుగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు.శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ చర్చోపచర్చల లో కౌన్సిలర్ అందరూ ప్రశ్నలు వేయగా చైర్మన్ సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూగత ప్రభుత్వ పాలనలో కౌన్సిలర్లు గాని చైర్మన్కు గాని స్వేచ్ఛ ఉండేది కాదని వారు గుర్తు చేశారు. మున్సిపల్ నిధులను దారి మళ్లించి ఇతర పనులకు వాడుకున్న విషయాలు మీ అందరికీ తెలుసని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పార్టీల కౌన్సిలర్లకు గౌరవం ఉంటుందని, అందరం కలిసి ప్రభుత్వ పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి కృషి చేద్దామని తెలిపారు. గత పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నా నేటి కౌన్సిల్లో దానికి రావు లేదన్నారు. కౌన్సిల్లో సంపూర్ణంగా మౌలిక వసతులపైనే దృష్టి పెట్టి పని చేసేందుకు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి , వార్డు కౌన్సిలర్స్ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మాజీ పీసీసీ అధ్యక్షులు డి. శ్రీనివాస్‌కు నివాళి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు డి శ్రీనివాస్ శనివారం మరణి ంచారు.కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు కాంగ్రెస్ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పీసీసీ అధ్యక్షునిగా తన హయాంలో రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చిన ఘనత అతనికి దక్కుతుంది, వైయస్ రాజశేఖర్‌రెడ్డి వారికి మిక్కిలి మిత్రునిగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలకపాత్ర పోషించిన ఆయనే అని తెలిపారు. మహా నాయకుడు ఆయనకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా జిల్లా ప్రచార కార్యదర్శి బెనహర్ జిల్లా ఐఎన్టిసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ , నాయకులు బాబు మియా గారు సేవాదళ్ రాష్ట్ర సలహాదారులు సుభాష్ కత్రి, జిల్లా సెక్రెటరీ సంజు కుమార్, సేవాదళ్ మహిళా అధ్యక్షులు వెంకటలక్ష్మి, ముజీబ్ , ఆసిఫ్ , ఆఫీస్ బేరర్ అలీ అమిరుద్దీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సీరియల్ కిల్లర్ అరెస్ట్

జిల్లా ఎస్పీ జానకి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లోని సీరియల్ కిల్లర్గా పేరుగాంచిన బోయ కాసింను ని భూత్పూర్ పోలీసులు పక్క నిఘాతో అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో నిందితుని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితుడు తాగుడుకు బానిసై జలసా జీవితాలకు అలవాటు పడి లేబర్ అడ్డాలే లక్ష్యంగా చేసుకొని ఆడవారికి మాయ మాటలు డబ్బు ఆశాజ్యోతి ఈ దారుణాలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నిందితుంది చింతలకుంట గ్రామ, కేటిదొడ్డి మండలం గద్వాల జిల్లా నివాసుడు బోయ కాసమాయ్యా ఏ ఖాసీం కూలి పని చేస్తాడని తెలిపారు., సుమారు 2 సంవత్సరాల క్రితం నేరస్తుడు గ్రామము వదిలి మహబూబ్ నగర్ కు వచ్చి అక్కడక్కడ కూలి పని చేసి వచ్చిన డబ్బంతా తాగడానికి తినడానికి ఖర్చు పెట్టి బస్టాండ్లలో ఫుట్ పాత్ ల మీద పడుకునే వాడని తెలిపారు., తాగుడుకు, చెడు అలవాట్లకు బానిస అయ్యాడు ఆడవారికి డబ్బు ఇస్తానని ఆశ చూపి వారిని చెట్ల పొద్దల్లోకి తీసుకొనిపోయి శారీరకంగా అనుభవించిన తర్వాత నేరస్తుడు వారికీ డబ్బులు ఇవ్వకుండా చంపేసేవాడని తెలిపారు.సుమారు ఒక నెల కిందట టి.డి గుట్ట మహబూబ్ నగర్ లేబర్ అడ్డ వద్ద ఉన్న లక్ష్మి ని నేరస్తుడు తీసుకోని అమిస్తాపూర్ గ్రామము దాటిన తర్వాత కొద్ది దూరంలో ఉన్న పెద్ద బ్రిడ్జి దాటిన తర్వాత రోడ్ కు ఎడమ వైపున కొత్తగా నిర్మించిన బేస్మెంట్ లోకి పోయి అక్కడ నేరస్తుడు, లక్ష్మి తో శారీరకంగా కలిసిన తర్వాత ఆమె నేరస్తున్ని డబ్బులు అడుగగా, డబ్బులు ఇవ్వకుండ నేరస్తుడు అనుకున్న ప్రకారం రాత్రి సుమారు 11 గంటల ప్రాంతములో తన వద్ద ఉన్న తువాల తీసుకొని ఆమె మెడకు చుట్టి బిగించి, తన జేబులో ఉన్న బ్లేడ్ తీసుకొని ఆమె గొంతును కోసి, ఆ తర్వాత అక్కడే ఉన్న గ్రానేట్ రాయి తీసుకొని ఆమె ముఖముపై మోదీ చంపినట్లు మా విచారణలో తేలింది అన్నారు. నేరస్థుని ఉదయం లేబర్ అడ్డ దగ్గర అరెస్టు చేసినట్లు వారు వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,డీఎస్పీ రమణారెడ్డి ,భూత్పూర్ సీఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఫోటో 5

ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ,ఆరోగ్యశాఖ కార్య దర్శి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ నేతృత్వంలో శని వారం జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో రిజిస్ట్రేషన్ ఉన్నవి లేనిది, హాస్పిటల్స్ వారి సేవల ధరల పట్టికను తెలుగులో ఇంగ్లీషులో ఉంచారా లేదా, అగ్నిమాపక పరికరాలకు సంబంధించిన చర్యలు తీసుకున్నారా లేదా పరిశీలించారు.ధరల పట్టిక లేని మూడు హాస్పిటల్స్ కి నోటీసులు ఇవ్వడం జరిగినది. జిల్లాలో 416 మంది ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకుని క్లినిక్స్, హాస్పిటల్స్, ల్యాబ్స్, డెంటల్, ఫిజియోథెరపీ, స్కానింగ్ సెంటర్ లను నడుపుచున్నారు. ఈ సెంటర్లలో సేవలు పొందే వ్యక్తులకు వాటి ధరల గురించి స్పష్టంగా అర్థం కావాలని ఇంత ఖర్చు పెట్టి వీరి దగ్గర చూపించే దానికంటే ప్రభుత్వంలో ఉచితంగా ఇవే సేవలు పొందవచ్చని ప్రజలకు అవగాహన కొరకు ఈ ధరల పట్టికలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. గత రెండు నెలలుగా నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటివరకు 40 మందికి నోటీసులు ఇవ్వడం జరిగినది. ఇందులో ప్రధానంగా 60 శాతం పైగా సిజేరియన్ సెక్షన్ ద్వారా కాన్పులు చేసిన వారికి, ధరల పట్టికలు లేని వారికి, ఎలాంటి శిక్షణ లేనివారు హాస్పిటల్లో పనిచేస్తున్నందుకు ఆర్ఎంపీలు బోర్డుపై డాక్టర్ అని రాసుకున్నందుకు, పడకలు ఉన్నందుకు నోటీసులు ఇవ్వడం జరిగినది. ఐదు మంది ఆర్ఎంపీల క్లినిక్స్ మూసి వేయడం కూడా జరిగినది. ఈ తనిఖీలలో డాక్టర్ భాస్కర్ నాయక్, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ తిరుపతిరావు, డెమో, సుభాష్,చక్రపాణి పాల్గొన్నారు.

చదువుకోవడానికి ప్రభుత్వమే అడ్డు?

- పేరుక పోయిన ఫీజు రియంబర్సుమెంటు బకాయిలు
- అగమ్య గోచరంగా చదువులు
- జిల్లాలో రూ. 2 వేల కోట్లు,
- ఫీజులు చెల్లించలేక పోతున్న మధ్యతరగతి, పేద విద్యార్థులు
- ఆర్థిక భారంతో ఉన్నత చదువులు మానేస్తున్న విద్యార్థులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులకు గాను రూ.8200 కోట్లు ఫీజు రియంబర్సు కింద విద్యార్థులకు చెల్లించాల్సింది.గతంలో అనేక సార్లు విద్యార్థి సంఘాలువిద్యాశాఖామంత్రికి వినతి పత్రం అందజేశారు.అయినా ఫలితం కనిపించడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో మొత్తం 110 కళాశాల లున్నాయి. ఇందులో 82 జూనియర్ కళాశాలలు, 7 డిగ్రీ కళాశాలలు,8పీజీ కళాశాలలు, రెండు ఇంజనీరింగ్ కళాశాలలు, మూడు పాలిటెక్నిక్ కళాశాలలున్నాయి. ఇందులో ప్రయివేటు, ప్రభుత్వ కళాశాలలతో కలిపి ఇంటర్‌కు సంబంధించి 2019 నుంచి 2024 వరకు చదివిన మొదటి ఏడాది చదివిన విద్యార్థులు 59,007 మంది, రెండో ఏడాది చదివిన విద్యార్థులు 52,934 మంది ఉన్నారు. వీరికి ఫీజు రియంబర్సు కింద రూ. 55,97,500లు రావాల్సింది. ప్రయివేటు,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థుల సంఖ్య 2019 నుంచి 2024 వరకు 5928 మంది ఉన్నారు. వీరికి రావాల్సిన స్కాలర్‌షిప్పులు రూ. 12, 64 లక్షలు చెల్లించాల్సింది. ఉమ్మడి జిల్లాలో పీజీ కళాశాల విద్యార్థులు జిల్లా మొత్తం పాలమూరు యూనివర్సిటీ కలుపుకొని 2019 నుంచి2024 వరకు 34,250 విద్యార్థులు చదువుకున్నారు.వీరికి రావల్సిన స్కాలర్‌షిప్పులు 68 కోట్ల 50 లక్షలు బకాయిలు చెల్లించాల్సింది. బీఈడీ కళాశాలకు సంబంధించి జిల్లాలో 8 కళాశా లలున్నాయి. 2019 నుంచి 2024 వరకు 11 వేల 450 మంది విద్యార్థులు చదివారు.వారికి రావాల్సిన స్కాలర్‌షిప్పులు రూ.4 కోట్ల 75 లక్షలు రావాల్సింది. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ,ప్రయివేటు కళాశాలలు మూడు ఉన్నాయి. 2019 నుంచి 2024 వరకు 17వేల 500 మంది విద్యార్థులు చదువు కున్నారు. వీరికి రూ. 2కోట్ల50లక్షలు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇంజనీరింగ్ కళాశాలలు జిల్లాలో రెండు ఉన్నాయి. 2019 నుంచి 2024 వరకు 9వేల 8 వందల మంది విద్యార్థులు చదివారు. వీరికి రూ. 68 కోట్లు స్కాలర్ షిప్పులు రావాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదలుకొని పీజీ వరకు మొత్తం విద్యార్థుల సంఖ్య 2019 నుండి 2024 వరకు 1,96,840 విద్యార్థులు ఉంటే బకాయిలు 16 వందల కోట్లు చెల్లించాల్సి ఉంది.మహబూబ్‌నగర్ పట్టణం లోని వాసవి డిగ్రీ కళాశాలకే సుమారు రూ. 3 కోట్లు స్వామి వివేకానంద డిగ్రీ కళాశాలకు 3.50 కోట్లు స్కాలర్ షిప్పులు రావాల్సి ఉంది వాగ్దేవి కాళాశాలలో చదివే విద్యార్థి నందుకు రూ.35 వేలు రావాల్సి ఉంది. సకాలంలో ఫీజురియం బర్సు రాక వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులకు వెల్లలేకపోతున్నారు.

స్కాలర్ షిప్పులు రాలేదనది విద్యార్థుల చేత డబ్బులు వసూలు చేస్తున్నారు



ముందు తెలంగాణ ప్రభుత్వం ఫీజు రియంబర్సు వస్తుందని చెప్పి నిమ్మించారు. మూడేళ్ల యినా.రియంబర్సు మెంటురాలేదు. రీయం బర్సు రాలేదని కళాశాల యాజ మాన్యాలు విద్యార్థులపై ఒత్తడి చేస్తున్నారు. సర్టిఫికెట్స్‌లు ఇవ్వడానికి ఇబ్బందులు పెడు తున్నారు. స్కాలర్ షిప్పులు రాలేదనది విద్యార్థుల చేత డబ్బులు వసూలు చేస్తున్నారు.

నందు,ఎస్ఎఫ్ఐ మహబూబ్‌నగర్ పట్టణ కార్యదర్శి

మధ్యతరగతి విద్యార్థుల మధ్యలోనే మానేస్తున్నారు



మేము మధ్యతరగతి వర్గానికి చెందిన వారం మా తల్లి దండ్రులు బతుకు దెరువు కోసం దుబాయి,ముంబాయి వెళ్ళున్నారు.ఫీజు రియంబర్సు రాకపోవడం చదువు మధ్యలోనే మానేస్తున్నారు.

**రాధిక ,
డిగ్రీ మూడో సంవత్సరం,
మహబూబ్‌నగర్ జిల్లా**

గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టిన ఫీజు రియంబర్సుమెంటు పథకానికి గ్రహణం పట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు చెల్లించే ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపుతోంది. స్కాలర్ షిప్పులు వస్తే... కళాశాలకు చెల్లించే ఫీజు కింద జమ చేసుకుంటా మని చెప్పిన కళాశాల యజమానులు ఇప్పుడేమో ఫీజులు చెల్లించి బదిలీ పత్రాలు తీసుకెల్లాలని వత్తడి చేస్తున్నారు. అమ్మ నాన్నలు దుబాయిలో ఉండి చదువుకొమ్మని చెబుతున్నారు.మా దగ్గర చిల్లిగవ్వ లేదు. ప్రభుత్వం రీయంబర్సు ఇవ్వకపోవడంతో మా చదువులు మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఉందంటూ...ఇంటర్ మొదలుకొని పీజీ విద్యార్థుల దాక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిపై చదువులకు వెల్లాల్సిన వారు ఆర్థిక భారంతో చదువును మధ్యలోనే నిలిపేస్తూ ఇతర పనులకు పోవల్సిన దుస్థితి నెలకొన్నది.

విద్యార్థులకు ఫీజు రియంబర్సుమెంటు చెల్లించాలి



తెలంగాణ వ్యాప్తంగా చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్సు మెంటు వెంటనే చెల్లించాలి. దేశంలో అగ్రబాగాన మన రాష్ట్రం ఉందంటున్న పాలకులు విద్యార్థులకు ఫీజు రియంబర్సు మెంటు రూ.8200 కోట్లు చెల్లించలేరా.ఇప్పటికైనా ఫీజు రియంబర్సు మెంటు చెల్లించాలి.

ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ

మాధకద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించాలి

- నియంత్రణకు అధికారులు కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ,నిర్మూలనకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.వి జయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్.పి.డి.జానకి,ఎక్సైజ్,వైద్య ఆరోగ్య శాఖ,మహిళా, శిశు సంక్షేమ శాఖ,విద్యా శాఖ అధికారులతో జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ పై కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యల పై ఆయా శాఖల అధికారులతో చర్చించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగం పై పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా ఉంచాలని అన్నారు.మాదకద్రవ్యాల వినియోగించకుండా కళాశాలలు,విద్యా సంస్థల్లో,మెడికల్ కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్,వైద్య ఆరోగ్య శాఖ,ఎక్సైజ్ శాఖ,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇందుకు గాను ఆయా శాఖల అధికారులు ఒక టీమ్ లాగా ఏర్పడి పని చేయాలని ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన విద్యార్థుల కెరీర్,భవిష్యత్ కోల్పోతారని అవగాహన కలిగించాలని,ఎక్కడైనా మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగం ఉంటే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు.కళాశాల,పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణ పై కమిటీలు ఏర్పాటు చేసి అవగాహనకు కార్యాచరణ రూపొందించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ,విద్యా శాఖ అధికారులను ఆమె ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు.18 సంవత్సరాలు లోపు వారు ఉంటే మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.గంజాయి సాగు చేస్తే వ్యవసాయ,అటవీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. మత్తు కోసం వినియోగించే ఆల్ఫ్రా జోలం లాంటి మందులను డాక్టర్ ల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే అమ్మాలని,డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపు లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా గట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీస్ స్టేషన్ వారీగా మాదక ద్రవ్యాల నియంత్రణ,నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కలిగిస్తామని తెలిపారు. ప్రజలు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి పోలీస్ శాఖ ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపారు.ఈ సమావేశం లో ఎస్.బి. డి.ఎస్.పి.జి.వి.రమణా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా,ఇంటెలిజెన్స్ ఏ.ఎస్.పి.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మదర్శ పాఠశాలలో మౌలిక వసతులు పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శనివారం వెబెక్స్ ద్వారా ఎం.పి.డి. ఓ.లు,మండల స్పెషల్ అధికారులు,ఎం.అర్.ఓ.లు,ఎం.పి. ఓ.లు,ఇంజనీరింగ్ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనులు మండలంల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం వారీగా నిర్దేశించిన సమయం లోగా మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.పనుల నాణ్యత లో రాజీ పడవద్దని ఆమె స్పష్టం చేశారు.పనులు నాణ్యత పరిశీలించి సంతృప్తికరంగా ఉంటేనే నిధులు చెల్లించాలని అన్నారు. పనులు పూర్తి చేసిన తర్వాత ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఎం.బి.రికార్డు చేసి తదనుగుణంగా చెల్లింపులు చేయాలని ఆదేశించారు.మహబూబ్‌నగర్ అర్బన్ లో పెండింగ్ లో ఉన్న పనులు మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ ఈ.ఈ.సమన్వయం చేసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.



జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం

- కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం అందచేత
- సాధారణ సమావేశం బహిష్కరణ



నవ తెలంగాణా- జడ్చర్ల టౌన్

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపాలిటీ కార్యాలయం లో నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 24 కౌన్సిలర్ సభ్యులు చైర్ పర్సన్ పై అవిశ్వాసానికి తీర్మానం చేసుకుని తీర్మానం కాపీని శని వారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కు అందచేశారు. అంతకు ముందు ఉదయం జడ్చర్ల మున్సిపల్ సాధారణ సమావేశంకు హాజరైన బి ఆర్ ఎస్, కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు సంబంధించిన 24 వార్డ్ కౌన్సిలర్ సభ్యులు సమావేశం లో ఇచ్చిన ఎజెండా చూసి ఎవరికి సమాచారం లేకుండా సొంత ఎజెండా తయారు చేయడం పై నిరసన తెలుపుతూ సమావేశాన్ని బహిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రవీందర్ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని దీంతో పట్టణంలోని ఆయా కాలనీలలో అభివృద్ధి రోజురోజుకు కుంటు పడుతుండడంతో ప్రజలు, కౌన్సిలర్లు ఇబ్బందులు ఎదురుకుంటున్నట్లు కౌన్సిలర్లు ఆరోపించారు.మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రవీందర్ సొంత ఏజెండా తయారు చేసుకుని లెక్కల్లో మాత్రం అవసరాలకు మించి లక్షల రూపాయల మేర డబ్బులు వెచ్చించినట్లు చైర్ పర్సన్ లెక్కలు చూపుతున్నారని అందుకు మున్సిపల్ కమిషనర్ రాజయ్య కూడా వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్యాలయం ముందు చైర్ పర్సన్ పై చర్యలు తీసుకోవాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు, పట్టణంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండానే డబ్బులు ఖర్చు పెట్టినట్లు లెక్కలు చూపుతున్నారని దీంతో నిధులు ఎక్కడ దారి మళ్ళాయి అంటూ కౌన్సిలర్లు ఎజెండాకు సంబంధించిన పత్రాలను చించివేసి నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని గ్రహించిన మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీ రవీందర్ అక్కడినుండి తమ వాహనంలో జారుకున్నారు. శని వారం జరిగిన సంఘటలో పట్టణం లోని 21 మరియు 14 వ వార్డు కౌన్సిలర్లు గైర్హాజరు అయ్యారు.



ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-మహబూబ్ నగర్



జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జీపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్,అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారంకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిష్కారం కు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తహసీల్దార్ లతో ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రతి రోజూ మానిటర్ చేస్తున్నట్లు తెలిపారు.

తహశీల్దార్ లతో సమీక్ష : తహశీల్దార్ లు,అర్.డి. ఓ తో మండలంల వారీగా ధరణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్షించారు.జిల్లాలో పెండింగ్ పెండింగ్‌లో ఉన్న 4194 దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు .జడ్చర్ల,భూత్పూర్,బాలా నగర్,నవాబ్ కుంట మండలం లో ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్న వాటిని మాడ్యూల్ ప్రకారం సమీక్షిస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు.డేటా కరెక్షన్ సంబంధించి క్షేత్ర పరిశీలన,రికార్డు పరిశీలన చేసి త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు. అదే విధంగా జడ్చర్ల,దేవరకద్ర నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం స్థలం గుర్తించాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,తహసీల్దార్ లు పాల్గొన్నారు.

జూలై 2న సర్వసభ సమావేశం : ఎంపీపీ

నవ తెలంగాణ - మిడ్జిల్

వచ్చే నెల 2వ తేదీన మండల కేంద్రంలోని ఎంపీ డీవోసమావేశం మందిరంలో సర్వసభ సమావేశం నిర్వహి స్తున్నట్లు ఎంపీపీ సుదర్శన్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.జులై 4న తేదీన ఎంపీటీసీల పదవి కాలంముగుస్తుండటంతో మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల శాఖ అధికారులందరూ హాజరు కావాలని ఆయన తెలిపారు.

రైతుల అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

- వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేష్

మిడ్జిల్ : రైతుబంధు పథకం అమలుపై రైతులు సూచించిన అభిప్రాయాన్ని జిల్లా అధికారుల దృష్టికి మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా సహకార శాఖ అధికారి పద్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రైతుబంధు పథకం అమలుపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా నిజమేరా రైతులకు అందే విధంగా రైతుల అభిప్రాయాలు సేకరించాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆరు తెలిపారు. రైతులు ప్రకాష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, కొంతమంది వ్యవసాయం చేయకుండానే రైతు బంధు డబ్బులు తీసుకుంటున్నారని రెండు పంటలు పండించే రైతులకు రైతుబంధు తో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు చెల్లించాలని తెలిపారు. గతంలో సాగు చేయకుండానే గుట్టలకు వెంచర్లకు అధికారులు రైతుబంధు ఇచ్చారని సాగు చేయని పొలాలకు రైతుబంధు ఇవ్వడంతో ప్రభుత్వమే నష్టపోతుందని తెలిపారు.కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి వేణు గోపాల్ వ్యవసాయ మండల అధికారి సిద్ధార్థ,మిడ్జిల్ పిఎసిఎస్ సిఈఓ బాల్ రెడ్డి,వ్యవసాయ సహాయ సంచాలకులుఆంజనేయులు పిఎసిఎస్ డైరెక్టర్లు, అన్ని క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి తేజ, సాయి కృష్ణ, గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

వనపర్తి

ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళులు

నవతెలంగాణ- వనపర్తి



భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీవీ నరసింహా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ భారత దేశం తొలి తెలుగు ప్రధాని, బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల ఆద్యుడు పీవీ నరసింహారావు అన్నారు. భారతీయ న్యాయవాది, రాజకీయవేత్త తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహా రావు అని, అలాంటి గొప్ప నాయకుడి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చింత చెట్టును ఢీకొట్టిన అనూస్ పాఠశాల బస్సు

- మద్యం మత్తులో బస్సు డ్రైవర్
- ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ పాఠశాల బస్సు శనివారం సాయంత్రం రాజనగరం శివారులోని బాపని గేరి దగ్గర ఉన్న చింత చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు కాగా వారిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మునిగిళ్ళ గ్రామానికి చెందిన బస్సుడ్రైవర్ మద్యం సేవించి బస్సు నడపడంతో అతివేగంగా వచ్చి మలుపు దగ్గర ఉన్న చింత చెట్టును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బస్సు పెద్ద ఎత్తున ధ్వంసం అయింది. ప్రమాదం గురించి వనపర్తి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మద్యమధ్యలో ఉన్న డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

వారంలోగా ధరణి సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దారును ఆదేశించిన జిల్లా కలెక్టర్

- సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులన్నీ వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, రెవెన్యూ కలెక్టర్ వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసీల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తుల్లో ఎక్కువ భాగం పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, టీఎల్33, డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. అవసరం అనుకున్న చోట భౌతికంగా ఫీల్డ్ కి వెళ్లి పరిష్కార మార్గం చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ బాధితురాలు తులసమ్మను ఆదుకోవాలి



నవతెలంగాణ- పాన్గల్

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉపాధి కూలీ బాధితురాలు తులసమ్మ ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన ఎం బాల్య నాయక్ డిమాండ్ చేశారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండా లో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తులసి అకస్మికంగా పనిచేస్తూ కింద జారి పడటంతో తల ఇనక భాగానికి బాగా గాయం అయ్యింది. బాధితుల తులసిని గ్రామంలో ఆర్ఎంపి చూయి ంచడంతో బాధితురాలు తులసి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ మల్లారెడ్డి హాస్పిటల్ లో చికిత్స కోసం గత మూడు రోజుల కిందట తీసుకువెళ్లారు. హాస్పిటల్ వైద్యులు అన్ని రకాల చికిత్స చేస్తూ ఆపరేషన్ కూడా చేయడం జరిగింది. ఆమె పరిస్థితి చేతి దాటడంతో వైద్యులు ఎనుక పంపించారు.చికిత్స పొందుతున్న తులసి పరిస్థితి విషమించడంతో వైద్యులు చెప్పడంతో తిరిగి సో గ్రామమైన తండాకు తీసుకొచ్చారు.ఈ సంఘటన స్థలానికి చేరుకుని బాధితు కుటుంబాన్ని పరామర్శించి తులసి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాలు అందించి సరైన వైద్యం జీవించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబునాయక్ మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు చిట్టెమ్మ మాజీ సర్పంచ్ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

మహిళల కార్యక్రమాలు పారదర్శకంగా అమలు చేయాలి

- ఏపిఎం వెంకట్



నవతెలంగాణ-ఆత్మకూరు

మహిళా సంక్షేమ కార్యక్రమాలను చాలా పారదర్శకంగా చేపట్టాలని ఏపీయం వెంకట్ అన్నారు.ఆత్మకూరు మండల మహిళా సమాఖ్య లో శనివారం ఆత్మకూరు మండల విఓఏలతో సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమీక్షలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వార సెర్ప్ ఆధ్వర్యంలో నిరహిస్తున్నా మహిళా సంక్షేమ కార్యక్రమాలను చాలా పారదర్శకంగా చేపట్టాలని ఏపీయం వెంకట్ హితబోధ చేయటం జరిగింది. ముఖ్యంగా జీవనోపాదులను మండలానికి కేటాయించిన 180 టార్గెట్ పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అప్పగించిన ఏకరూప దుస్తుల తయారీ చాలా బాగా చేశారని జిల్లా అధికారులు మేచ్చున్నట్లు సిబ్బందిని అభినందించారు. మండలానికి పాడి పశువుల కొనుగోలు ను 45 యూనిట్లను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు. పేరటి తోటల కోళ్ల పెంపకం 100 మంది లబ్దిదారులను ఎంపిక చెయ్యాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలలో 100 మంది లబ్దిదారులను గుర్తించి బ్యాంకు అధికారులతో కాన్సెంట్ తీసుకోవాలన్నారు. బ్యాంకు లింకేజీ లో టార్గెట్ ప్రకారం మహిళా సంఘాలకు రుణాలు అందేలా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలాన్నారు. జులై 1వ తేదీ నుంచి గ్రామాలలో 1995 సహకార సంఘాల చట్టం ప్రకారం సర్వ సభ్య సమావేశాలు నిర్వాహం చాల న్నారు.కార్యక్రమంలోఆత్మకూరుమండల అధ్యక్షులు మహేశ్వరీ, సునీత, ఉమాదేవి ,వెంకట్,ఆంజనేయులు,అన్వార్ పాషపాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులకు సన్మానం



నవతెలంగాణ -వీపనగండ్ల

వచ్చే నెల3తోఎంపీటీసీ,జడ్పీటీసీ,ఎంపీపీల పదవీకాలం ముగి యడంతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ముగిసింది.వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, తూముకుంట ఎంపిటిసి రాము గోవర్ధనగిరి ఎంపిటిసి ఈశ్వరమ్మ వల్లభాపురం ఎంపీటీసీ పార్వతి, జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్ ఎంపీపీ కమలేశ్వరరావు లను ఎంపీడీవో శ్రీనివాసరావు, సూపర్డెంట్ రవి నారాయణ, ఏపీవో శేఖర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు ఘనంగా పూలమాల శాలువా తో షీల్డ్ బహుకరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ దేవన్న, పంచాయతీరాజ్ ఏఈ వరుణ్ తేజ్, మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ ఆమీర్ ఎంపీడీవో కార్యాల సిబ్బంది మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, కురుమన్న, శ్రీకాంత్, బాలశేషు, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రి జూపల్లికి వినతి

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వీపనగండ్ల సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పత్రాన్ని అందజేశారు.సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మురళి, మండల నాయ కులు ఆశన్న మాట్లాడుతూ డ్రైనేజీ లేక మురికి నీరు రోడ్లమీద ప్రవహి స్తుందన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాల మండల కేంద్రంలో ఏర్పాటు చేయా లన్నారు.సీసీ రోడ్లు, వీధిలైట్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగు తుందన్నారు. బస్టాండ్ నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.



బొగ్గు గనులను సింగరేణి కే కేటాయించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టనున్న బొగ్గు వేలం ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేశారు. ఈ సందర్భంగా లిసిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ కేంద్రం బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నది. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించింది. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. సహజంగానే సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి. కానీ వేలంపాట ద్వారా ప్రవేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నది. ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రవేటు సంస్థలకు అప్పగించింది. మన రాష్ట్రము నుండి బొగ్గు గణేష్ కంపెనీ, బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయం. పైగా సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీన బడి దానిమీద ఆధారపడినటువంటి ప్రజలు బుగ్గని కార్మికులు అన్యాయాన్ని గురయ్యే అవకాశం ఏర్పడింది. సింగరేణి ద్వారానే ఎరువుల కర్మాగారం సిమెంటు కర్మాగారం వచ్చి నిరుద్యోగ సమస్య కొంత పరిష్కారానికి దారి ఏర్పడుతది. ప్రైవేటు వాళ్లకి ఇవ్వడం వలన బొగ్గు రంగ మొత్తం నిర్వీర్యం అయిపోయే ప్రమాదం ఉంది. అలాంటి సిరుల తల్లిని సింగరేణి కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి,లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు,రమేష్, బాల్య నాయక్, పట్టణ కార్యదర్శి డి కురుమయ్య, నాయకులు నిక్సన్, సాయి లీల, ఉమా, రేణుక,కవిత, వెంకటయ్య, నందిమల్ల రాములు, సూర్యవంశం రాముడు, మదన్, రమేష్,బాలస్వామి, జమ్ములయ్య, వెంకట్ రాములు, పెద్ద కాజాలి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ధర్మపురి శ్రీనివాస్ తీరని లోటు

నవతెలంగాణ- పెబ్బేరు



కాంగ్రెస్ పార్టీకి ధర్మపురి శ్రీనివాస్ తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ఉమ్మడి రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు ,మాజీ మంత్రి, ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల శనివారం పెబ్బేరు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోసంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రా యపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డీ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సత్యనారాయణ, శివ సాయి, ఎండి షకీల్, యుగంధర్ రెడ్డి, సర్వేష్, డైరెక్టర్ రాములు, మోతే రాములు, వనం మల్లేష్ యాదవ్, మాలపల్లి రాము గౌడు, మాలపల్లి కె.రాముడు, కురుమూర్తి, శివ, వీరస్వామి నాయుడు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : కాంగ్రెస్ పార్టీకి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించిన ధర్మపురి శ్రీనివాస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఆయన ఎనలేని సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఈ సందర్భంగా మృతుడు డి శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

అభివృద్ధి పథంలో జిల్లా ముందడుగు

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి



జిల్లా ఏర్పడ్డాక మొదటి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి కొనియాడారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా డా. చిన్నా రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసు కోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు. 2019 లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించి రాష్ట్రం లోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తా మని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు.డీఎస్సీ ద్వారా ఉపాధ్యా యుల ఖాళీలను భర్తీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభ మైందన్నారు. రెండో దశలో మరిన్ని పోస్టులు భర్తీ చేసి విద్యా శాఖను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ తో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. నైపుణ్యం ఉన్న విద్యార్థులు ఏ ప్రాంతంలోనైనా ఉపాధి పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో సైతం ఒక నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. . ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ చేసి తీరుతుందని తెలియజేశారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమావేశము చాలా హుందాగా నిర్వహించారని అభినందించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్ని జిల్లా అధికారులు, జిల్లా యంత్రాంగం నోట్ చేసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి ,వైస్ జడ్పి చైర్ పర్సన్ వామన్ గౌడ్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్ చైర్ పర్సన్ వామన్ గౌడ్, జడ్పి సి. ఈ. ఓ యాదయ్య కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకులుగా రాజకీయాల్లోకి రావాలి : కాంగ్రెస్ నాయకుల హితవు

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం పట్టణంలోని వివిధ వెంచర్లు, శిఖం భూమిలో 10శాతం ప్రభుత్వ భూమి ఆక్రమణ, కట్టడాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారి సుధాకర్, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఇదివరకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం నీ అడ్డం పెట్టుకొని వివిధ అక్రమాలకు పాల్పడడం జరిగింది. రాజకీయ నాయకులు ప్రజా సేవకులుగా రాజకీయాల్లోకి రావాలి, కానీ దోచుకోవడానికి రాకూడదని ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలో గల ప్లాట్లలో 10% భూమిని కబ్జా చేసి అసైన్మెంట్ నెంబర్లు ఇవ్వడం జరిగింది దానిని పరిశీలించడం జరిగింది ,అనంతరం సర్వే నంబర్ 116 నందు 10% భూమిలో కూడా ప్లాట్లు చేయడానికి అట్టి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జగదీశ్వర్ కాలనీలో 10% భూముల్లో గోడౌన్ నిర్మించడాని పరిశీలించారు .అనంతరం అమర చింత, ఆత్మకురు, రహదారి పక్కన భారత్ పెట్రోల్ పంప్ ఎదురుగా గల స్థలంలో ఇట్టి స్థలం సివిల్ సప్లై కి చెందినదని గతంలో గోపాల్ శెట్టి భూమిని ప్రభుత్వానికి విరాళంగా ఇవ్వడం జరిగిందని అందుకు ప్రభుత్వం కూడా అవార్డులు అందజేయడం జరిగిందని కానీ ఆటి భూమిని తిరిగి, మళ్ళీ కబ్జా చేసుకుని గోడౌను నిర్మాణం ధర్మకంట నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .అనంతరం హెచ్ పి పెట్రోల్ పంప్ ఎదురుగా గల మూలమల్ల క్రాస్ రోడ్డు దగ్గర భవన నిర్మాణం అక్రమంగా నిర్పించినట్లు పేర్కొన్నారు. మూలమలకు వెళ్లే దారికి 33 ఫీట్ల రోడ్డు స్థలం వదలాలని, అదేవిధంగా అమరచింతకు వెళ్లే దారిలో 55 సీట్లు రోడ్డు వెళ్లాలని అదేవిధంగా అట్టి స్థలం 10 శాతం ప్రభుత్వ స్థలంగా పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని గతంలో ఉన్న ప్రధాన కాలువను దారి మల్లించి అక్రమంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం చెరువు కట్ట దగ్గర అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం బీసీ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించి దాదాపు నాలుగు ఎకరాలు కబ్జాకు గురి అయినది, ఇట్టి భూమిని అమాయకులకు ప్లాట్ల రూపంలో అమ్మడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.వెంకటేశ్వర స్వామి ఆలయానికి 44 ఎకరాలలో ఇప్పటికే నాలుగు ఎకరాలు భూమి కబ్జా చేసి ప్లాట్లు చేసి అమాయకులకు విక్రయించారు,, కబ్జాకు గురైన భూమిని కబ్జాకోరుల చెర నుండి విడిపించి స్థానికులు కు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సహకారంతో 25 లక్షల రూపాయలతో ఈ ఆలయ భూములను సుందరంగా తీర్చిదిద్ది ,ఆత్మకూరు పట్టణ ప్రజలకు కానుకగా అందజేస్తామని అన్నారు. కబ్జాదారుల నుండి తమ కార్యకర్తలకు బెదిరింపులు వస్తున్నాయని అటువంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని హెచ్చరించారు. ఇప్పటికైనా కబ్జా చేసిన వారు భూములను స్వచ్ఛందంగా వదులుకోవాలని హితవు పలికారు, లేని పక్షంలో ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు, కబ్జా గురవుతున్న ఆలయ భూములపై బీజేపీనాయకులు నోరు ఎత్తకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించి ందన్నారు. ఎప్పుడూ దేవుని జపం చేసే నాయకులు భూములు అన్ని అన్యాకా ంతం అవుతున్న పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వారు కూడా తమతో కలిసివచ్చి కబ్జా కు గురైన భూములను కాపాడ వలసిన బాధ్యత బిజెపి నాయకుల పైన కూడా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు ,మండల అధ్యక్షులు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాలకిస్తాన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, గొల్ల రామకృష్ణ యాదవ్, గోపాల్ యాదవ్, సాయి రాఘవేంద్ర, జూరాల మధు, ఎస్, వంశి, రవీందర్, గోపాల్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ప్రచారంపై కేసు నమోదు .

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు శనివారం సోషల్ మీడియా తప్పుడు వార్తలు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదు దారుడు అయినా అబ్దుల్ గనాం, తండ్రి హస్సేన్ బిన్ హుసేన్, అను ఆత్మకూరు పట్టణానికి చెందిన ఇతను ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, శుక్రవారం రాత్రి 11:47 నిమిషములకు ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎంఏ సమాద్ తండ్రి అబ్దుల్ గ ని అను అతను సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూప్ లలో నందు మత ద్వేషాలు, మతకలహాలు రెచ్చగొట్టే విధంగా చైనా ప్రభుత్వం ఒక మతానికి చెందిన మానసిక వ్యాధిగా, 15000 మందిని ప్రార్ధన మందిరాలను ద్వసం చేసింది అని కొన్ని పబ్లిక్ టాయిలెట్లు గా మార్చి మరియు డాన్స్ హ్యాల్స్ గా మార్చినదని ఒక మతానికి చెందిన వారిని , ఫోక్స్ ఉదారవాదులు మన చెక్క గాళ్ళుగా అని ఒక మతం ను పేర్కొనడం అట్టి మతం అనేది ప్రమాదకరి అని దానిని కూకటి వేళ్ళతో సహా పెకిలించివేయాలి అని ఒక మతానికి చెందిన వారికి వ్యతిరేకంగా వాట్సప్ గ్రూపులలో పెడుతున్నాడు. కావున అతనిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించండి

- జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు సహకరించాలని మండల జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇంతవరకు అధికారులు మండల అభివృద్ధికి నిధులను కేటాయించి అభివృద్ధికి సహకరించారని గత కలెక్టర్లను కొనియాడారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజల మధ్య ఉంటూ ఎల్లప్పుడూవారి సమస్యలను పరిష్కరిస్తూ,అండదండగా నిలిచామన్నారు. అనంతరం జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ కృషిని అభినందిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి,జడ్పి చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అడిషనల్ కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ముందుండాలి

- ఎంపీపీ కమలేశ్వరరావు



నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారుల ముందుండాలని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వీధిలైట్లు, రైతులకు వ్యవసాయ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మౌలిక వసతులు కల్పించడంలో గ్రామస్థాయి అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభు లే అవకాశం ఉంటుందని వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకొని అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలన్నారు.మండలంలో ఆశించినంత అభివృద్ధి జరగలేదని అన్నారు. మండల కేంద్రానికి కోర్టు,సర్కిల్,ఎస్సీ గురుకుల, తాసిల్దార్ నూతన భవనం నిర్మించాల్సి ఉండేదని అన్నారు. వచ్చే ప్రజా ప్రతినిధులైన వారు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. తమ పదవీకాలం పూర్తి అయిన తర్వాత కూడా ప్రజా సేవ కోసం, మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతక ముందు వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్,ఎంపీడీవో శ్రీనివాసరావు, సూపర్డెంట్ రవి నారాయణ, ఎంఈఓలక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి డా కేశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ దేవన్న పంచాయతీ రాజ్ ఏఈ వరుణ్ తేజ, ఏపీవో శేఖర్ గౌడ్ మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ మండల వైద్యాధికారి రాజశేఖర్, విద్యుత్ ఏఈ రాథోడ్, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, రాము, ఈశ్వరమ్మ, పార్వతి పంచాయతీ కార్యదర్శులు, రాజు నాయక్, కుర్మయ్య, బాల శేషు, శ్రీకాంత్, నరేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు

పాఠశాల సందర్శన

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఎంఆర్సి పాఠశాలను శనివారంఎంఈఓ లక్ష్మణ్ నాయక్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టికను రికార్డులను పరిశీలన చేశారు.విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలన చేసి నిర్వాహకులతో మాట్లాడారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంనాణ్యమైనభోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

జూరాలలో పరిశుభ్రత కార్యక్రమం

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో శుక్రవారం ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య సూపర్వైజర్ ఏ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు వ్యాధులు రాకుండా ఉండడానికి ఇంటి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని, మరియు ప్రతి శుక్రవారం ఇంటి ముందర ,ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, పగిలిపోయిన కుండలు ,పూల బుట్టీలు, ఏర్ కూలర్లు ,సిమెంట్ ట్యాంకర్లలో పాత టైర్లలో నీళ్లు నిలవ కుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి ప్రకాష్ ,ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

బీసీ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు గీత

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీపురం రోడ్డులో ఉన్న బీసీ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు గీత ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీ ఏర్పడి దాదాపు 20ఏండ్లు గడుస్తున్న కనీస వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మంచినీళ్ల వీధిలైట్లు రోడ్లు లాంటివి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు రాత్రి సమయంలో బయటకు వెళ్తే ఎక్కడ ఏ పాము వచ్చి కరుస్తుందో తెలియని పరిస్థితి ఉందని, ప్రమాదాలకు ప్రజలకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్, నాయకులు రాఘవేంద్ర, సురేష్, ఈశ్వరమ్మ, భవాని, శాంతమ్మ, నాగయ్య పాల్గొన్నారు.

మేనేజ్మెంట్ కాలేజీ హాస్టల్‌కు సొంత భవనం ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ గిరిజన సంఘం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్‌లో ఎస్టీ మేనేజ్మెంట్ హాస్టల్‌కు తక్షణమే సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్, గిరిజన సంఘం కొల్లాపూర్ టౌన్ అధ్యక్షుడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ 2018 నుండి అద్దె భవనంలో ఉండటం వలన అనేక ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారన్నారు. దాదాపుగా హాస్టల్‌లో 60 నుండి 80మంది విద్యార్థులు ఉంటున్నారు. కాబట్టి విద్యార్థులకు మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హాస్టల్ వసతి సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి విద్యార్థులకు తక్షణమే సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కార్తీక, సాయికుమార్, గణేష్, నాగరాజ్, సతీష్, సురేష్ నాయక్, శివకుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చౌడయ్యకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చౌడయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసి శనివారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి చౌడయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు సింగిల్ విండో వైస్ చైర్మన్ హుజూర్ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు రామచందర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ జంబులయ్య, నాయకులు అన్వేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు

నవతెలంగాణ-అచ్చంపేట



నేటి బాలలే రేపటి పౌరులు ఈ దేశానికి ఆరోగ్యకరమైన పౌరులను అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది. అందుకే ప్రభుత్వం శిశువుల ఆరోగ్యంగా ఎదిగేందుకు ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తామని, అందులో భాగంగానే శనివారం మండల పరిధిలోని అంకిరోనిపల్లి గ్రామంలో ఏఎన్ఎం బాలమణి శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారు. పోలియో నివారణ, కోరింత దగ్గు, థైరాయిడ్, చర్మ వ్యాధులు, ఇలా పలు రకాల రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా ఈ టీకాలు పనిచేస్తాయని ఆమె తెలిపారు. అదేవిధంగా గర్భిణీ మహిళలకు కడుపులో శిశువు ఆరోగ్యంగా పెరిగేందుకు వ్యాక్సిన్లు వేస్తామన్నారు.

గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులు పెంచాలి : బీఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



మండల కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ముందు విద్యార్థులతో నిరసన తెలియజేస్తూ గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ పోస్టులు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఇటీవలే నిరుద్యోగ ఓయూ ఐకాస చైర్మన్ మోతిలాల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. అతని ఆరోగ్యం క్షీణిస్తున్న కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని గ్రూప్-1, గ్రూప్-2, మెగా డీఎస్సీ ద్వారా 30వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్-1లో 1:100 తీయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్, చైతన్య, సింగోటి, నరేష్ పాల్గొన్నారు.

జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అభివృద్ధి నిర్మాణాలకు, ఆస్పత్రి పరికరాల కోసం గాను రూ.50 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు సూపరింటెండెంట్ డా.రఘు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అభివృద్ధి పనుల సమీక్షలో మంత్రి జూపల్లి ఆస్పత్రి అభివృద్ధికి రూ.50లక్షలు ప్రకటించి, శనివారం నిధులను విడుదల చేసినందుకు ఆస్పత్రి తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బొలెరో వాహనం బోల్తా..

- పలువురికి తీవ్ర గాయాలు..
- వైద్యులు అందుబాటులో ఉండాలి
- వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రానికి చెందిన దాదాపు 16మంది, అదేవిధంగా మహాసముద్రం గ్రామానికి చెందిన 22మంది కూలీలు బొలరో వాహనంలో ఎక్కి కూలి పనులకు శనివారం వెళ్తున్నారు. ఈ సందర్భంగా బొలెరో వాహనం డ్రైవర్ అధిక స్పీడ్‌లో వెళ్తూ కోడేరు మండల పరిధిలోని మంత్రాలమ్మ శివారులో బొలెరో వాహనం బోల్తా పడింది. దీంతో వాహనంలో ఉన్న ప్రతి ఒక్కరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పలువురు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి క్షతగాత్రులను తరలించగా అందుబాటులో డ్యూటీ డాక్టర్ ఎవరు లేకుండా పోవడంతో క్షతగాత్రులను తక్షణమే అక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి తరలించారు. దీంతో పలువురు గ్రామస్తులు ఆస్పత్రికి చేరుకుని వైద్యులు అందుబాటులో లేకపోవడంతో విచారం వ్యక్తం చేశారు.

బొలెరో వాహనంలో కూలి పనులకు వెళ్తూ ప్రమాదానికి గురైన క్షతగాత్రులను జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ పరామర్శించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాగా డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉండాల్సిన డ్యూటీ డాక్టర్ లేకపోవడంపై ఆయన డీఎంహెచ్ఓతో చరవాణిలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు స్థానికంగా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈజీఎస్ పనులను అకస్మాత్తుగా అధికారులు బంద్ చేయడంతో కూలి పనుల నిమిత్తం పలువురు కూలీలు దూరప్రాంతాలకు ఆటోలో వెళ్తూ ప్రమాదాల గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పనులను కొనసాగించి కూలీలకు స్థానికంగా పనులు కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తక్షణమే కూలీ రేట్లను కూడా పెంచాలని ఆయన కోరారు.

నేడు కోలాటం పోటీలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్స్‌లో ఆదివారం జరిగే కోలాటం పోటీలను విజయవంతం చేయాలని జిల్లా జానపద కళాకారుల సంఘం నాయకులు తుపాకుల వెంకటేష్, కాటేపాగ నరసింహ, మండల అధ్యక్షులు బొల్లె గాలయ్యలు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పల్లె కొండలరావు సౌజన్యంతో, యువ కళావాహిని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల ఆధ్వర్యంలో కోలాటాల పోటీలు నిర్వహింస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరవుతునట్లు తెలిపారు.

జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-బల్మూరు



మండల పరిధిలోని అంబగిరి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భావన నిర్మాణానికి శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ భూమి పూజ చేశారు. గతంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండడంతో నూతనంగా గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి రూ.23 లక్షల వ్యయంతో నిధులు కేటాయించి గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని తెలిపారు. సాధ్యమైనంత తొందరలో కాంట్రాక్టర్లు భావన నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించి ఇవ్వాలని సూచించారు. కాంట్రాక్టర్లు భవన నిర్మాణానికి నాణ్యత ప్రమాణాలు పాటించి ఆరోపణలు లేకుండా చూసుకోవాలన్నారు. అందరం అంబగిరి గ్రామస్తులు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పోలీసుల తీరుపై సర్వత్ర విమర్శలు

- లక్షలకు లక్షలు వేతనం తీసుకుంటూ ఇదేం పని
- 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన వెల్దండ ఎస్సై

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్



ఇటీవల ఏసిబి అధికారులకు లంచం తీసుకుంటూ పోలీసులు పట్టు పడుతున్నారు. లక్షలకు లక్షలు వేతనాలు తీసుకుంటూ ప్రజలను లంచాల కోసం పట్టి పీడిస్తున్న పోలీసులపై ప్రజలలో రోజు రోజుకు నమ్మకం సన్నగిల్లుతుంది. రెండు రోజుల క్రితం వెల్దండ ఎస్సై రవి గౌడ్ ఓ కేసు విషయంలో రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డాడు. ఈ అంశం ఉమ్మడి జిల్లాలో సంచలనం రేపింది. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతోమంది సీఐలు, ఎస్సైలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు. నియోజవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి సిఫార్సుతో వెల్దండలో బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలున్నాయి. మండలానికి చెందిన పలువురు అధికార పార్టీ ప్రజాప్రతినిధుల మాటలను సైతం అయన లెక్క చేయకుండా ఇష్టాను సారంగా వివరించారని పలువురు అధికార పార్టీకి చెందిన నాయకులు అభిప్రాయపడ్డారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి ఫోన్ చేసినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా సమాధా నం చెప్పాడనే ఆరోపణలున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ ఎస్ఐ సైతం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సంఘటన ఉంది. పోలీసులు అవినీతిపరులుగా మారుతూ లంచాల కోసం ప్రజలను పట్టి పీడించడం వల్ల వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఇప్పటికైనా పోలీస్ శాఖలో పని చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులలో మార్పు వస్తుందని ఆశిద్దాం.

అంతయ్య ఆశయాలను కొనసాగిస్తాం : సీపీఐ(ఎం)







నవతెలంగాణ-కందనూలు

ప్రజల కోసం పనిచేస్తున్న అంతయ్యను నాటి నక్సలైట్లు అతి కిరాతకంగా హతమార్చారని ఆయన భౌతికంగా దూరమైన ఆయన ఆశయ సాధనకు సీపీఐ(ఎం) నిరంతరం కృషి చేస్తున్నదని జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు అంతయ్య 32వ వర్ధంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతయ్య అచ్చంపేట ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేశాడని. పోడు భూముల సమస్యలపై అలుపెరుగని ఉద్యమం నిర్వహించిన నాయకుడన్నారు. సీపీఐ(ఎం) అచ్చంపేట డివిజన్ కార్యదర్శిగా, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న అంతయ్యను మాటు కాసి 1992లో నక్సలైట్లు పొట్టన పెట్టుకున్నారన్నారు. సీపీఐ(ఎం) నాయకత్వంలో నాడు జరిగిన కూలి రేట్ల పెంపు పోరాటంలో ఆయన పాత్ర కీలకమైనదన్నారు. గ్రామాలలో భూస్వాములు, రైతు కూలీల శ్రమను దోచుకుంటుంటే రైతు కూలీల వైపు నిలబడి పోరాటాలు చేసిన నాయకుడన్నారు. భౌతికంగా అంతయ్యను దూరం చేయొచ్చు కానీ ఆయన ఆశయాలను దూరం చేయలేరని, ఆయన కలలుగన్న పేదల రాజ్యం కోసం పనిచేసినప్పుడే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, సత్యనారాయణ, నరసింహ, శ్రీనివాస్, శివరాం, సురేష్, మనోహరాచారి పాల్గొన్నారు.

అచ్చంపేట : మండల పరిధిలోని సింగారం గ్రామంలోని అంతయ్య స్తూపం దగ్గర 32వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్ ఆధ్వర్యంలో అంతయ్య చిత్రపటానికి గ్రామస్తులు, పార్టీ సభ్యులు, కుటుంబ సభ్యులు పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, అంతయ్య కుమారుడు విజయ్ కుమార్, తల్లి ఎల్లమ్మ, సీపీఐ(ఎం) సింగారం శాఖ కార్యదర్శి బక్కయ్య, సీనియర్ నాయకులు చిన్న అంజనేయ, బొల్లు చిన్నయ్య, నీలం అంతయ్య, నీలం వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య, చంద్రు నాయక్, మహిళలు, బుచ్చమ్మ, పార్వతమ్మ, కృష్ణమ్మ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు గ్రామస్తులు ఉన్నారు.


కొల్లాపూర్ రూరల్ : మండల కేంద్రంలో సీపీఐ (ఎం) కార్యాలయంలో సాటు అంతయ్య 32వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ ఆధ్వర్యంలో అంతయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, మండల నాయకులు ఎండి.సలీం, ఏ.వెంకట్, జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం పాటను ఆపాలి : సీపీఐ(ఎం)

- ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి అప్పగించాలి

నవతెలంగాణ-బల్మూరు


మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం పాటను ఆపాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మూడవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని పూను కోవడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ వేలం పాటలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ గనుల వేలంపాట వేయడాన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దీనివలన తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కిషన్ రెడ్డి గనుల శాఖ మంత్రి పదవి చేపట్టగానే తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర బీజేపీ కూటమి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలం నాయకులు ఎండి.లాల్ మమ్మద్, గ్రామ కార్యదర్శి అంజనేయులు, నాయకులు మధు, మాసయ్య, సలేశ్వరం, యాదగిరి, రాజు పాల్గొన్నారు.





వంగూరు : కేంద్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లా, శ్రావణపల్లి బొగ్గు గనుల వేలంపాటను ఆపి, ఆ గనులను సింగరేణి బొగ్గు గనుల రాష్ట్ర ప్రభుత్వ సంస్థకు అప్పజెప్పాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బ్యాంక్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.బాలస్వామి, సీఐటీయూ జిల్లా నాయకులు బి.శివరాములు రైతు సంఘం మండల నాయకులు ఏ.రాములు, లక్ష్మమ్మ, శేఖర్, బాలస్వామి, బాలయ్య, రామస్వామి, పాల్గొన్నారు.


రుణ సహకారం రైతుల అభిప్రాయం మేరకే : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బల్మూరు

రైతులకు అందించే రుణ సహకారం ఎన్ని ఎకరాలవారికి ఇవ్వాలనే అంశంపై రైతుల అభిప్రాయం మేరకే పంపిణీ చేయనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండనాగుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆవరణలో నిర్వహించిన మహాజనసభ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ వంటి రైతు సహకార రుణాలపై ప్రజలందరితో చర్చించాక అమలుపరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ మేరకు రైతు సమావేశాలు నిర్వహించి రైతుల అభిప్రాయ సేకరణ అనంతరం అధిక మెజారిటీ గల రైతుల అభిప్రాయాల మేరకు రుణాలపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో బీడు భూములు గుట్టలు వందల ఎకరాలకు రుణాలు కుంటలు చెరువులు వంటి వాటికి కూడా రైతుబంధు రైతు భరోసాలు రుణాలు అన్యాయాన్ని ఇలాంటి పరిస్థితిని అధిగమించేందుకే మహాజన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా రైతుబంధు రైతు భరోసా వంటి కార్యక్రమాలు విజయవంతగా నిర్వహించాలంటే రైతుల అభిప్రాయాలు తీసుకోక తప్పదని గుర్తు చేశారు. కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్య యాదవ్, సీఈవో రాజవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ఎంపీపీ యువనేపల్లి అరుణ పాల్గొన్నారు.

తెలకపల్లి : రైతుల అభివృద్ధి మేలుకోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని డీసీఓ రఘునాథరావు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సహకార సంఘం డిప్యూటీ రిజిస్టర్, జిల్లా సహకార సంఘం అధికారి సూచనలపై మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో) సింగిల్ విండో అధ్యక్షులు ధ్యాసాని భాస్కర్ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా పథకం రైతు భాగస్వామ్యంపై, రైతుల సూచనలు, సలహాలు తీసుకునేందుకు ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్లు మధురావు, కే.ఇందిరమ్మ, ఎంఏఓ సందీప్ కుమార్, సీఈఓ ధర్మ వీర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యలు, సహకార సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.




రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు సాగుతాం

- ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ
- ప్రజలతో మమేకమైన వారికే పదవులు

నవతెలంగాణ-వంగూరు

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ బీమమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలు ఐదేళ్లుగా సేవలందించిన కష్టసుఖాల తీరును అడిగి ఒకరకరితో మాట్లాడించి వారు పడ్డ కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీలు గతంలో చేసిన అభివృద్ధితోపాటు ఇప్పుడు కూడా ప్రజలతో మమేకమై ఉన్నట్లయితే పదవులు వాటి అంతట అవే వస్తాయన్నారు. శనివారం ఎంపీటీసీల అందరిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో జరగలేదు నాకు తెలియదు కానీ ప్రస్తుతం ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి జరగటానికి నా కృషి ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి సొంత మండలం కావడంతో పెద్ద ఎత్తున ప్యాకేజీ అందించడంతో పాటు ప్రతి మండలానికి 5 కోట్లు సోలార్ పెట్రోల్ బంక్ మహిళలకు ప్రత్యేక లోన్లు రావడం జరుగుతుందన్నారు. మండలంలో సమీకృత ఆఫీసుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు సాగుతామని తెలిపారు. జడ్పీటీసీ కేవీఎస్.రెడ్డి, జడ్పీ జిల్లా వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కు సముచిత స్థానం కల్పించడంలో సీఎం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులకు గాను కొద్ది రోజులలోనే వంగూరు మండల రూపు రేఖలు మారుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికి కూడా గ్రామాలలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. 300 మందికి భోజనాలు ఏర్పాటు చేసినందుకు ఎంపీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంధ్య, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ శంకర్ నాయక్, ఏవో తనుజ రాజ్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా వైభవంపై కవితలకు ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా సాంఘిక సామాజిక చారిత్రక వైభవంపై కవితలకు ఆహ్వానిస్తున్నా మని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాకు సంభందించిన కవులు, కవయిత్రులు తమ కవితలు, పాటలు, పద్యాలను 40లైన్లకు మించకుండా రాయాలన్నారు. ఈ కవితలను నెల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక తరుపున ఒక సంకలనంగా ప్రచురిస్తున్నాం.

మీ రచనలను జూలై 15 లోపల మీ రచనలను వాట్సప్ 9492765358, 9441946909 యూనికోడ్ లోటైపు చేసి పంపించగలరని కోరుతున్నాం.

కంది పంటను ఎగుమతి చేసే వరకు పండిద్దాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ హైద రాబాదు వారి ఆర్థిక సహాయంతో ఘనంగా కంది పంట సాగు ప్రోత్సహక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువ మంది రైతు సోదరులు కంది పంటను సాగు చేస్తారు. కాబట్టి రైతులు నాణ్యమైన అధిగ దిగుబడిని ఇచ్చే కంది పంటను ఎంచుకునే విధంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు మేలైన యాజమాన్యం పాటించినట్లయితే అధిక దిగుబడి పొంది ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చున్నారు. అదేవిధంగా ప్రధాన పంటల సాగులో ఖర్చును తగ్గించి యాజమాన్య పద్ధతులను పాటించి నిరంతరం ఆదాయం వచ్చే వ్యవసాయ, వ్యవసాయేతర పనులను చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ రవిచంద్ర బ్యాంకు మేనేజర్ నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్, ఏడిఆర్ ఆర్ఏఆర్ఎస్ పాలెం డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కెవికె పాలెం డాక్టర్ భరత్ భూషణ్ రావు, కో-ఆర్డినేటర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు 962మంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ ఏర్పాటు రైతుల కళ్లల్లో ఆనందం

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చొరవతో పులిజాల గ్రామంలో ఫీడర్ ఏర్పాటు చేశారు. తద్వారా పుల్జాల గ్రామంలో 24గంటల నాణ్యమైన విద్యుత్తు అందుతుందని ఎంపీటీసీ సభ్యురాలు నిర్మల వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పులిజాల గ్రామంలో విద్యుత్ అంతరాయం ఎక్కువగా ఉండేదని, ఎల్‌సేల కారణంగా గ్రామంలో తరచుగా కరెంటు కోతలు ఉండేవని గంటలు తరబడి కరెంటు లేకపోవడంతో, వ్యవసాయం చేసుకునే రైతులకు తీవ్ర ఇబ్బంది ఉండేదని గ్రామ ఎంపీటీసీ అన్నారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందించి, గ్రామంలో ఫీడర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించడం తో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు, ఖరీఫ్ పంట సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే గ్రామంలో ఫీడర్ ఏర్పాటు చేశారు. పులిజాలలో నేటి నుండి 24గంటల నాణ్యమైన విద్యుత్ అందుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఈ సమస్యను మాజీ ఎమ్మె ల్యే దృష్టికి తీసుకోని పోయినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో ఉన్న విద్యుత్ సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు గ్రామ ప్రజల తరఫున, రైతుల తరఫున ఎంపీటీసీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసులు, లైన్మెన్ పిల్లి శ్రీనివాసులు, సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎండి.నసీరుద్దీన్, రవి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సైబర్ నెరగాల వలలో చిక్కుకోవద్దు : ఎస్సై

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో శనివారం ఎస్సై రామన్ గౌడ్ ఆధ్వర్యం లో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫేస్బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్‌లో వచ్చేటటు వంటి లింకులపై క్లిక్ చేయవద్దని వాటి ద్వారా మీ యొక్క డాటా మొత్తం సైబర్ నేరగాళ్లు సేకరిస్తారన్నారు. దీని ద్వారా వ్యక్తిగతంగా బ్లాక్ మెయిల్ చేయబడతారన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే వారికి ఇవ్వవద్దన్నారు. అటువంటి ఫోన్ కాల్స్ వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలిపాలన్నారు. ఈమధ్య కాలంలో చాలామంది ఎన్నో రకాల సైబర్ నేరాల వలన మోసపోతున్నారని చదువుకున్నా యువత కూడా వీటి బారిన పడి ఎంతో నష్టపోతున్నారన్నారు. గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా గ్రామాల్లో ఎటువంటి దొంగత నాలు జరగకుండా నియంత్రించవచ్చని ఇప్పటికే జటప్రోలు మాధవస్వామినగర్ గ్రామాల్లో గ్రామస్తుల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చేశామని అందువలన చాలావరకు దొంగతనాలను నియంత్రించామన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలి

నవతెలంగాణ-అచ్చంపేట



మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో అచ్చంపేట మున్సిపాలిటీలో సమస్యలతో కూడిన వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో పెంచిన ఏరియాస్ 7000 రూపాయలు ఒక్కొక్కరికి ఇవ్వాలని, చాలాసార్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాలు ఇచ్చిన, ఆందోళనలు, నిరసనలు చేసినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. 2024 ఏప్రిల్ నెల జీతము మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన ఒక్కొక్కరికి రూ.3500 నుండి రూ.4వేల వరకు జీతాలు రావాల్సి ఉన్నప్పటికీ రాలేదన్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే కమిషనర్‌తో మాట్లాడి డబ్బులు అకౌంట్‌లో జమ చేయిస్తాని హామీ ఇచ్చారు. కానీ అమలు చేయడం లేదన్నారు. మున్సిపాలిటీలో గత 15ఏండ్ల నుండి పనిచేసిన నడింపల్లి వెంకటయ్యను కొంత మంది వర్కర్స్‌ను అక్రమంగా తొలగించడం సరైంది కాదన్నారు. వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ పరికరాలు సబ్బులు, నూనెలు బూట్లు, బ్లౌజులు, రెండు జతల బట్టలు, ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఇవ్వడం లేదన్నారు. సమస్యలను పరిష్కారం చేయకుంటే కార్మికులందరూ విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు లక్ష్మణ్, వెంకటయ్య, భాస్కర్, పాండు, మహిళలు, కృష్ణమ్మ, శాంతమ్మ, జ్యోతి, ఎల్లమ్మ ఉన్నారు.

శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల పరిధిలోని నంది వడ్డేమాన్‌లో జేష్ఠమాసం అష్టమి శనివారం శ్రీసార్థాసప్త జేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ జేష్ఠ మాసంలో శనివారం అష్టమి, నవమి తిథులు ఉండడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నాను. ఈ మాసంలో శనేశ్వర స్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితమన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వుల నూనె, జిల్లేడు పూలు, జమ్మి జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారన్నారు. కార్యక్రమంలోఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీ సభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్, ప్రణవనాథ్, విశ్వరాధ్య సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

పదోన్నతి తో బాధ్యత పెరుగుతుంది : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న హెచ్ సీ 407 కే.యాదయ్య హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఆర్ఎస్ఐ గా ప్రమోషన్ పొందారు. శనివారం మర్యాదపూర్వకంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎస్పీ ఆయనకి ఏ ఆర్ ఎస్ ఐ ర్యాంక్ వన్ స్టార్‌ను తొ డిగి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ మేట్‌లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



నారాయణపేట : చాలా కాలం పాటు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్‌లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని డీఆర్డీఏ పీడీకి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో సీనియర్ మీటీలే ఉపాధి పథకాన్ని నడిపిస్తున్నారని , కూలీలను పనికి తీసుకురావడం, వారికి పేమెంట్ అయ్యేవిధంగా చూడడం చూస్తున్న సీనియర్ మేట్‌లకు కనీస వేతనం ఉద్యోగ, భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 150 మంది సీనియర్ మేటిలు ఉన్నారని తెలిపారు. తమను ఫీల్డ్ అసిస్టెంట్లకు గుర్తించి న్యాయం చేయాలని పీడీకి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేటిల యూనియన్ జిల్లా నాయకులు రాజేశ్వరి, విజయ్, నరేష్, నాగరాజు నర్సింహ, మంగమ్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్



నవ తెలంగాణ - నారాయణపేట

బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ డిమాండ్ చేశారు. శనివారం బొగ్గు గనుల బహిరంగ వేలాన్ని నిరసిస్తు సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ప్రైవేటీకరణ చేయడానికి, కార్పొరేట్ శక్తులకు దేశ సంపద కట్టబెట్టడమే బీజేపీ విధానం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గనుల ప్రవేటీకరణలో భాగంగా తెలంగాణ రాష్టంలో సింగరేణికి కేటాయించాల్సిన బొగ్గు గనులను బహిరంగ వేలం పేరుతో ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తున్నదని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో గెలిచిన గుర్తింపు, ప్రాతినిత్య సం ఘాలు సింగరేణి బొగ్గు బావుల వేలంపై ఆందోళన పోరా టాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగరేణి పరిరక్షణకై, సింగరేణి కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి జిల్లాలోని కార్మికులు, ప్రజలు, విద్యార్థులు, యువత, మేధావులు అందరూ ఏకతాటిగా పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తన విధానాలను విరామించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, పవన్ ,ప్రకాష్ నాయకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. శనివారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని గ్రౌండ్లో జిల్లా పరిధిలోని పెట్రోల్ కార్, ఎస్ హెచ్ ఓ పోలీసు వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనాల మెయింటెనెన్స్ గురించి ఎస్పీ అడిగి తెలుసుకొని వాహనాలను ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని, పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో, కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. వాహ నాలకు ఏలాంటి రిపేరు ఉన్న వెంటనే చేయించాలని ఎం టీ ఓ ఆఫీస్ సిబ్బం దికి సూచించారు. ప్రతిరోజు వాహనాలను వాటర్ సర్వీసింగ్ చేస్తూ శు భ్రపరుస్తూ సమయానుకూలంగా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని వాటికి జిపిఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయా నుకూ లంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్ పై సైన్ బోర్డ్స్ పై, వాటి మేకనిజం పై అవగాహన కల్పించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని, డ్యూటీ లో ఉన్న డ్రైవర్ సీట్ టర్నౌట్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ లు (డీఎఆర్) నాగేంద్రుడు, పని దెబ్బ ఎస్పీ సీఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ,పోలీసు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

రెండు గ్లాసుల పద్ధతి నిర్వహించొద్దు

- రెవెన్యూఇన్స్పెక్టర్ దండు శ్రీశైలం, మండల ఏఎస్ ఐ శంకరయ్య



నవతెలంగాణ - మరికల్

గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి నిర్వహించొద్దు అని రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండు శ్రీశైలం, మండల ఏ ఎస్ ఐ శంకరయ్యలు అన్నారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏ ఎస్ ఐ శంకరయ్య, ఆధ్వ ర్యంలో సివిల్ ,రేస్ డే గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు.. ప్రతినెల నిర్వహిస్తున్న సివిల్, రైస్ డే, సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగి ందని అన్నారు. మరికల్ పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలలో, హోటళ్లలో, రెండు గ్లాసుల ,పద్ధతి నిర్వహించరాదని, కులం పేరు పెట్టి దూషించారాదని, అన్నికులాల వారు సమానంగా కలిసిమెలిసి ఉండా లన్నారు. కులం పేరు పెట్టి మిమ్మల్ని ఎవరైనా దూషించినట్టయితే పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అట్టి వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండల పరిధిలోని కున్సి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయునిగా సేవలందించిన సురేందర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం పాఠశాలలో ఆయనకు పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సురేందర్‌ను శాలువా, పులామాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్ , ఉప సర్పంచ్ నల్లె నరసప్ప మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజ మని, అక్షరాలు అందరికీ అందాలని తపించి పాఠశాలల పవిత్రంగా తీర్చిదిద్ది ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య వారధిగా పనిచేసిన సురేందర్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్వ బాలరాజ్, పిట్టల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్

నవ తెలంగాణ - నారాయణపేట

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ సూచించారు. శనివారం ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ సమీక్షించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సీసీఎల్ఏ కమిషనర్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పీపీబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని సూచించారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణకు సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. జిల్లాలో 500 దరఖాస్తులు ఆర్డీఓ లాగిన్ లో ఉన్నాయని, ఒక వారం, పది రోజుల్లో క్లియర్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్దాం : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాను విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకు వెళ్దామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో 15 వ స్థానానికి తీసుకువచ్చారని, ఉమ్మడి జిల్లాలోనే నారాయణ పేట ను ప్రథమ స్థానంలో నిలిపారని చెప్పారు. ఈ సారి కూడా అదే ఒరవడిని కొనసా గిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా ర్యాంకును మరింత మెరుగు పరిచేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీ.ఐ.పీ) ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలలో తెలుగు మాధ్యమంలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం సమీపంలోని వృత్తి నైపుణ శిక్షణ కేంద్ర ంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా విఐపి సంస్థ మహబూబ్ నగర్ జిల్లాలో విద్యార్థులను ప్రోత్సహిం చడం గర్వ కారణమన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవార్డుతో పాటు నగదు, మెరిట్ ధ్రువ పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మన జిల్లాలో కలెక్టర్ హర్ష, డిఇఓ అబ్దుల్ ఘని, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరి చారని తెలిపారు. విద్యార్థులు 10 జీపీఏ లక్ష్యంగా పెట్టుకుంటే 9.8 సాధించారని, ఈ సారి ఖచ్చితంగా 10 జీపీఏ సాధించడానికి విద్యార్థులకు గత సంవ త్సరం పెట్టినట్లు స్లిప్ టెస్టులు, నెలవారీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగు పరు స్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సారి జిల్లా స్థాయి కాకుండా రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. 9.8 జీపీఏ సాధించిన జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శు భాకంక్షలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల హెచ్.ఎం లు, అధ్యాపకులకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా పదో తరగతిలో 9.5 నుంచి 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆ సంస్థ తరపున కలెక్టర్ ప్రశంసాపత్రంతో పాటు రూ.5 నగదు, 20 వేల బ్యాంక్ డిపాజిట్ లు, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పసుపు, కుంకుమతో కూడిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు మరోసారి కలెక్టర్ శుభాభినందనలు తెలిపారు. డీఈవో అబ్దుల్ ఘని మాట్లాడుతూ సమిష్టి కృషితో పది ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చామని, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు డీఈవో అభినందనలు తెలిపారు. తాము10 జీపిఏ సాధించేందుకు చాలా ప్రయత్నించామని, సాధించ లేక పోయామని కానీ ఇంటర్ లో ఉత్తమ ర్యాంకు సాధించి జిల్లాకు పేరు తీసుకువస్తామని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో తాము ఇంతటి జీపీఏ సాధించేలా తమ ప్రతిభ పెంచేలా చేసిన గత కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధి కారి, తమ తమ పాఠశాలల అధ్యాపక బృందానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. పలువురు హెచ్‌ఎంలు తమ అభిప్రాయాలను పంచుకుని ఆనం దం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామీణ భాగ స్వామ్య సంస్థ (వీ.ఐ.పీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేం దర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ టీకేఎస్ శర్మ, జీసీడీఓ పద్మ నలిని, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్, ఆయా పాఠ శాలల హెచ్‌ఎంలు, కస్తూర్బా పాఠ శాలలఎస్. ఓలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





అంగన్వాడీకేంద్రాల బలోపేతానికి కృషి చేయాలి ..

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తో కలిసి శిశు మహిళ వృద్ధుల సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తు న్నాయని, ఇంకా ఎన్ని ఖాళీలు ఉన్నాయని అడిగారు. అంగన్వాడీ కేంద్రాలలో శ్యామ్ అండ్ మ్యామ్ పిల్ల లపై ప్రత్యేక దృష్టిసారించి జులై 10 లోపు వారిలో గ్రోత్ తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. బరువు తక్కువ గల పిల్లల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపా లన్నారు. పిల్లల అడాప్ట్ ఏజెన్సీ ఎక్కడ ఉందని అడగ గా మహబూబ్ నగర్ లో ఉందని సిడిపిఓ తెలిపారు. ఇంతవరకు 2020 నుండి ఆరు మందిని దత్తత ఇచ్చినట్లు వారిలో ముగ్గురు ఆడపిల్లలు ముగ్గురు మగపిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా సఖి సెంటర్‌పై కలెక్టర్ ఆరా తీశారు. సఖి సెంటర్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలన్నారు. సదరం క్యాంపుల గురించి కలెక్టర్ అడి గారు. సదరం సర్టిఫికెట్ ఉంటే దివ్యాంగులకు బ్యాక్లాగ్ పోస్టులలో రిజర్వేషన్ ఉంటుందన్నారు. అంగ న్వాడీ కేంద్రాలలో యాక్షన్ పాయింట్ ఉండాలని ఐసీడీఎస్ ఉద్దేశం ప్రతి ఒక్కరికీ తెలియాలన్నారు. శిక్షణ ద్వారా కేంద్రాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. విద్యార్థుల యూనిఫార్మ్ పై కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించాలన్నారు. వచ్చేవారం అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తాను అంగన్వాడి కేంద్రాల సందర్శనకు వస్తానని అన్నారు. అదనపు కలెక్టర్ మాయాంక్ మిథల్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. శ్యామ్ అండ్ మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు, సీడీపీఓ, సూపర్వైజర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి : డీఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎస్పీఎన్. లింగయ్య సూచించారు. జులై 1 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ 10 నిర్వహణ గురించి శనివారం డీఎస్పీ ఎన్. లింగయ్య ఆధ్వరంలో వివిధ డిపార్ట్మెంటు అధికారులు , ఆపరేషన్ ముస్కాన్ నియమించిన పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలలు బాలకార్మికులుగా పని చేస్తు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదం డ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లలను తమ పనులకు ఉపయోగించకుండా వారి బంగారు భవిష్యత్ ను నాశనం చేయొద్దన్నారు. తల్లిదండ్రులు తమ పిల్ల లను బడి మాన్పించి పనులకు ఉపయోగిస్తే అట్టి వారి పై కూడా కేసులు నమోదు చేయడం జరుగు తుందని అన్నారు. జిల్లాలో మైనర్ బాలలను ఎవరైనా బడిమానిపించి వెట్టిచాకిరి చేయిస్తే అది నేరంగా పరిగణించ బడుతుందని అందుకు కారకులైన వారిపై కఠినంగా వ్యవహరించడం తోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా బాలలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కన్ 10 నిర్వహించి జిల్లాలో బాల కార్మికులు లేకుండా కట్టు దిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయిం చిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన బాలలను చూసినప్పుడు, తప్పిపోయిన వీధి బాలలను చూసినప్పుడు,1098 లేదా డయల్ 100, ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్. సీడబ్ల్యూసీ రాధా, డిప్యూటీ డీ ఎ ంహెచ్ ఓ డా. శైలజ, ఆపరేషన్ స్మైల్ టీం ఎస్సై శేఖర్ గౌడ్, డీసీఆర్బి ఎస్ఐ సునీత, సఖి సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

శబరి పీఠం సన్నిధానంలో మరుగు దొడ్ల నిర్మాణం కొరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణికరెడ్డికి శబరిపీఠం అయ్యప్ప భక్తులు వినతిపత్రాన్ని శనివారం సమర్పించారు. పట్టణం లోని వల్లంపల్లి రోడ్ లో గల శబరి పీఠం సన్నిధానంలో గల అయ్యప్ప భక్తులు దీక్ష కాలంలో కాలకృత్యాలు తీర్చు కునేందుకు మరుగుదొడ్ల నిర్మాణంకు శనివారం ఎమ్మెల్యేకి సివిఆర్ భవ నంలో అయ్యప్ప మాల దారులు వినతి పత్రం సమర్పించారు. మరుగు దొడ్ల నిర్మాణంకొరకు నిధులు కేటాయిస్తామని స్థానిక శాసన సభ్యురాలు హామీ ఇచ్చినట్లు అయ్యప్ప మాల దారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య, జెంగిడి వెంకటేష్, అప్పి, బట్టి తిప్పన్న, మల్లేష్ , బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్ ఓ కార్యాలయం తనిఖీ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను రోగులకు అందించే మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని తీశారు. జిల్లాలో అమలు చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను వారి కార్యక్రమా అధికా రుల పనితీరును సమీక్షించారు. పూర్తిస్థాయి సిబ్బందిని వైద్యులను వైద్య సిబ్బందిని నియమించాలని ఎమ్మెల్యేను డీఎంహెచ్ ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి కోరారు. దామరగిద్ద, ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అంబులెన్స్ వలన నియోజకవర్గం ప్రజలకు మరింతగా చేరువగా వైద్య సేవలు అందించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎంపీహెచ్డబ్ల్యూ డాక్టర్ ఎస్. శైలజ, డీఎస్ఓ డాక్టర్ ఎం రాఘవేందర్ రెడ్డి, టీబీ డాక్టర్ జె.సాయరాం, ధన్వాడ పీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కీర్తి, దామరగిద్ద పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ నవనీత, మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో సాయిచంద్ పాత్ర కీలకం

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీ.నరసింహగౌడ్



మక్తల్ : హైదరాబాదులోని సాగర్ రింగ్ రోడ్డు లోని జీ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ దివంగత సాయి చంద్ ప్రథమ వర్ధంతిలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ నరసింహ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సాయి చంద్ పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ఉద్యమం సమయంలో రాత్రి అనక పగలనక రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడం కోసం ఎన్నో ధూంధాం కార్యక్రమంలో పాల్గొని ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. దురదృష్టవశాత్తు ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి ఎంతో లోటని , అది ఎవరు తీర్చలేరని తెలిపారు . ఈ సందర్భంగా మరోమారు వారి ఆత్మకు ఆ భగవంతుడు మనశ్శాంతిని కలిగించాలని, బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు . ఆయన వెంబడి మక్తల్ బీఆర్ఎస్ నాయకులు చందాపురం అశోక్ కుమార్ గౌడ్ ,ఎలిగండ్ల బాలప్ప ,బండారి బాలు , బండారి రవికుమార్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన గట్టు తిమ్మప్ప, డీఆర్ శ్రీధర్

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా నూతనంగా వచ్చిన ఎస్పీ శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నాయకులు గట్టు తిమ్మప్ప, ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు డిఆర్ శ్రీధర్ కలవడం జరిగింది. జిల్లా ఎస్పీ గారిని పుష్ప గుచ్ఛం, శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



నాణ్యమైన భోజనం అందించాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్



నవ తెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ విద్యార్థుల భోజనాలను పరిశీలించి భోజనాలు రుచికరంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ ఆకుకూరతో కూడిన భోజనాన్ని వడ్డించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు.. మెనూ ప్రకారం భోజనం ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పనితీరు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను చదివి పాఠంశాలను అర్థమయ్యే విధంగా ఉండాలని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యా బోధనలు చేయాలని , ఆలస్యంగా వచ్చిన సహించేదిలేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచి నూతన చట్టాలు : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వచ్చే నెల నుంచి నూతన చట్టాలు అమల్లోకి వస్తున్నట్లు ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా లోని ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలకు, ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో పని చేస్తున్న రైటర్స్ కు, సీసీటీఎన్ఎస్ రైటర్స్ కు డీఎస్పీ సత్య నారాయణ ఆధ్వర్యంలో నూతన చట్టాల అమల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేకరించాల్సి సాక్ష్యాలు తదితర అంశాలపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ఎస్సైలకు,స్టేషన్ రైటర్స్ కు, సీసీటీఎన్ఎస్ రైటర్స్ కు జులై 1 వ తేది కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయడం, సాక్ష్యాలను సేకరించడం, కోర్టులలో చార్జీ షీట్ వేసే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వచ్చే నెల నుంచి అమల్లోకి వచ్చే కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమంలో స్టేషన్ ల ఎస్‌హెచ్ఓలు, స్టేషన్ రిటర్ లు, సీసీటీఎన్ఎస్ రైటర్స్ కొత్త చట్టాల ఎస్ఓపీని అనుసరించి కేసులు నమోదు చేయడం, ఇన్వెస్టిగేషన్ చేయడం, సాక్ష్యాలను సేకరించి కోర్టులలో చార్జీ షీట్ వేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ,స్టేషన్ రైటర్స్‌ను ఆదేశించారు. జులై 1 నుంచి కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని, కొత్త చట్టాల ఎస్ఓపీని అనుసరించి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, తదితర సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి కోర్టు లలో చార్జీ షీట్ వేయడం ద్వారా నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచాలని అధికారులకు, రైటర్స్‌కు సూచించారు. కొత్త చట్టాలను అనుసరించి ఆయా సెక్షన్‌ల ద్వారా కేసులు నమోదు చేసే క్రమం లో, సాక్ష్యాధారాలను సేకరించే క్రమంలో ఎలాంటి సందేశాలను ఉన్నతాధి కారులను ఫోన్ లో సంప్రదించి వారి సలహాలు,సూచనలు తీసుకోవాలని ఆదేశించారు. పకడ్బందీగా సాక్ష్యాధారాలను సేకరించి, విచారణ చేపట్టి కోర్టు లోచార్జీ షీట్ సబ్మిట్ చెయడం ద్వారనే నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచవచ్చునని ఆ దిశగా కృషి చేయలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో సుమ్మన్స్‌ను ప్రాపర్ గా సర్వ్ చేయాలని, ఎన్‌బీడబ్ల్యూ వారంట్స్ సర్వ్ చేయాలని, ఎప్పటికప్పుడు ఆయా కేసులకు సంబంధించిన (కోర్టు కేలండర్) నంబర్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్, శాంతి నగర్ సీఐ లు భీమ్ కుమార్, రత్నం, ఎస్బీ ఇన్స్పెక్టర్ జంములప్ప, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై, వివిధ విభాగాల ఎస్సై లు అన్ని పోలీస్ స్టేషన్‌ల రైటర్స్, సీసీటీఎన్ఎస్ రైటర్స్ పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జీపీఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పీపీబీ, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్‌ల్యాండ్ తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్ లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, అన్ని మండలాల తహసీల్దారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చేరవేరడంలో ..
ఎంపీడీవోల పాత్ర కీలకం

- జిల్లా ముఖ్య కారణ నిర్వహణ అధికారి కాంతమ్మ



నవతెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేరడంలో మండల అభివృద్ధి అధికారి పాత్ర కీలకం అని జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యనిర్వ అధికారి కాంతమ్మ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీసమ్మ అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి పదవి విరమణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు సేవ భావంతో పనిచేయాలని, ప్రజలకు గుర్తింపు తెచ్చే బాధ్యత ఉద్యోగంతోనే సాధ్యమని అన్నారు. జిల్లాలో గట్టు ధరూరు ఉండవల్లి అల్లంపూరు మండలాల్లో 34 సంవత్సరాలు దీర్ఘకాలంలో పనిచేసి పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండ లంలోని అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు , ప్రజా ప్రతినిధులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గీత దాటితే జరిమానా

- పట్టణ ఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇరువైపులా వాహనాలు నిలుపరాదనీ, అదేవిధంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపడంతో ట్రాఫిక్ సమస్యలు వస్తాయని గద్వాల పట్టణ ఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు... శనివారం టౌన్ ఎస్ఐ, ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో గద్వాల పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తా పరిధిలో రోడ్డుపై ఇరు వైపులా ఆగి ఉన్న వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు.. రోడ్డుకు ఇరువైపుల నిలిపిన వాహనాలను తీయించారు. అలాగే మున్సిపాలిటీ అధికారులచే వైట్ లైన్ వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు పక్కన వాహనాలు నిలపడం వల్ల వాహన చోదకులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయనీ, వాటిని తొలగించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది ఉండదని, అలాగే ప్రమాదాలు తగ్గుగాయని అన్నారు. మార్కింగ్ వైట్ లైన్ ఎవరైనా అతిక్రమించి లైన్ దాటి ముందుకు వచ్చిన వాహనాలు భారీ జరిమానాతో పాటు కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది యశ్వంత్, నాగరాజు, సుధాకర్, గోపాల్, శివ కుమార్, తిమ్మప్ప,యాగేందర్, హెడ్‌కానిస్టేబుల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు ఘన సన్మానం



గట్టు : మండలంలోని బల్గేర ఎంపీపీ ఎస్ పాఠశాలలో నూతనంగా హెడ్మాస్టర్ గా బాధ్యత చేపట్టిన దినవతి ని గ్రామ యువత శాలువాతో కప్పి పూలమాలవేసి ఘనంగా స్వాగతం స్వాగతం పలికారు. గ్రామ యువకులు మాట్లాడుతూ బలిగేర గ్రామంలో విద్యా వ్యవస్థలో చాలా వెనుకబడి ఉందని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన మీ సారథ్యంలోనైనా విద్యను పూర్తిస్థాయిలో మా గ్రామ పిల్లలకు విద్య నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మంజుల బాసు గోపాల్ నాయుడు, బాసు బొజ్జయినాయుడు, శంకర్, జయన్న, శేఖర్, వీరేష్ రాజు, దొర్నాల వీరేష్, విద్యా వాలంటరీ చిరంజీవి, బాసు నర్సన్న తదితరులు పాల్గొన్నారు .

బెల్టు షాపులను ఎత్తివేయాలి

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రం వాల్మీకి కమిటీ హాల్ ఐద్వా జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. రత్నమ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి హాజరై మాట్లా డారు. మహిళలు చిన్న పిల్లల పైన అత్యాచారాలు, హత్యలు, హింసలకు కారణమ వుతున్న బెల్ట్ షాపులను, డ్రగ్స్ పైన ఉక్కు పాదం మోపుతు న్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి చెబుతు న్నారన్నారు. కొన్ని జిల్లాల్లో ఆ ప్రయత్నంపై ఐద్వా హర్షం వ్యక్తం చేస్తూ గద్వాల జిల్లా లో ఉన్న బెల్టు షాపులపై సర్వే చేసి అధికారులకు తెలియజేస్తామని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పొదుపు గ్రూపులకు పావలా వడ్డీ రుణాలకు సంబ ంధించి ప్రభుత్వం నుంచి విడుదల చేయవలసిన నిధులను వెంటనే విడు దల చేయాలని డిమాండ్ చేశారు. అభయ హస్తం పథకానికి విధి విధానాలు రూపొందించి గతంలో కట్టిన వారి వివరాలు.. ప్రభుత్వం వద్ద ఉన్నవాటి ఆధారంగా కొనసా గించాలని. కొత్త వారికి కూడా ఈ పథకంలో అవకాశం ఇవ్వాలన్నారు. వర్షాకాలం కావడంతో సీజనలో వచ్చే జబ్బులకు ప్రభుత్వం ఆసు పత్రులలో మందులు, టెస్టులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో బాలికలకు భద్రత కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నర్మద మాట్లాడుతూ జిల్లా కమిటీగా రాబోయే కాలంలో మహిళ సమస్యల పట్ల మరిన్ని సామాజికంగా, ఆర్థికంగా, వివక్షత లేని సమానత్వం కోసం ఉధృత పోరా టాలు నిర్వహిస్తామని, ఈ కార్యక్ర మాలలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మరి యమ్మ, జయమ్మ, మాదవి, దేవమ్మ, శివమ్మ సుజాత , స్వప్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు రూ. లక్ష విరాళం



నవతెలంగాణ- అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ అన్నదాన సత్రానికి శనివారం హైదారాబాద్ కు చెందిన సులోచన, పుష్పేందర్ దంపతులు 1లక్ష 62 వేల 649 రూపాయలను విరాళంగా సమర్పించారు. ఎందుకు సంబంధించిన చెక్‌ను ఆలయ కార్యని ర్వాహణాధికారి పురేందర్ కుమార్ కు అందజేశారు. విరాళం అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరి ంచినందుకుగాను కార్యనిర్వా హణాధికారి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో.. తాగునీటికి కటకట





గట్టు : మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత విద్యార్థులకు తాగడానికి నీరు లేక నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి గట్టు మండల పరిధిలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో చోటుచేసుకుంది. మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలను దాదాపు 500 మంది విద్యార్థులకు పైగా ఉన్నారు. ఈ పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత తాగడానికి మరి చేతులు ప్లేట్లు కడుక్కోవడానికి నీళ్ల లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాల ప్రహరీ దాటి చుట్టుపక్కల ఉన్న హెూటల్లు ఇండ్లు తదితర ప్రదేశాలతో ఉన్న నల్లాల దగ్గర వచ్చి టీ తాగి చేతులు ప్లేట్లు కడుక్కోవాల్సిన పరిస్థితి.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న ప్రయోజనం లేని పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ఎన్నో ఏళ్ళ ప్రత్యేక రాష్ట్రం కొరకు కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా పాఠశాలలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ పాఠశాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు మాటలు మాత్రం చెప్పడమే కానీ పాఠశాలల వైపు మాత్రం చూడడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. పాఠశాలలో ఆగస్టు 15న జనవరి 26వ తేదీన జెండా ఎగురవేయడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు వచ్చి స్టేజిలపై మైకులు పట్టుకొని గొప్పలు చెప్తా ఉంటారని, కనీసం పాఠశాలలో నీటి సమస్య తీర్చలేని పరిస్థితి పాఠశాలలో ఏర్పడింది. 500 పైగా ఉన్న పాఠశాలలో దాదాపు 150 మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేస్తుంటారు..అది కూడా ఇతర గ్రామాల నుంచి ఎల్లం దొడ్డి , మల్లెంపల్లె ,పలిగేరా , చమరకం తదితర గ్రామాల నుంచి వచ్చి విద్యార్థులు మాత్రమే భోజనం చేస్తారని, ఎందుకంటే వాళ్ల టిఫిన్ కట్టుకొని రాలేక పోయి మధ్యాహ్న భోజనం ఇక్కడ చేస్తున్నట్లు విద్యార్థులు పేర్కొం టున్నారు. జిల్లా అధికారులు మాత్రం పాఠశాలను సందర్శించిన దాఖలు లేవని, కనీసం పాఠశాలలో నీటి సమస్య తీర్చలేని పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు పాఠశాల సందర్శించి విద్యార్థులకు నీటి సమస్య తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడి వివరణ..

నేను కొత్తగా వచ్చి వారం రోజులు అవుతుంది. కనుక రెండు మూడు రోజుల్లో పాఠశాలలో పరిస్థితుల తెలుసుకొని.. విద్యార్థులకు నీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలలో నీళ్ల లేవని వంటవారు భోజనం పెట్టే సమయంలో నాకు తెలిపారు. లేకపోతే నేను పంచాయతీ కార్యదర్శిని అడిగి వాటర్ ట్యాంక్ తెప్పిస్తుంటినని ఆయన తెలిపారు.

వసతి గృహాలను తరలించొద్దు : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని ఇంటర్మీడియట్ వసతి గృహాలను అలంపూర్ నుంచి అయిజ మండలానికి తరలించోద్దని సీపీఐ(ఎం) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అలంపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆర్ఐ కరీం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రభుత్వ బాలికల వసతి గృహం 2008 వ సంవత్సరంలో, బాలుర వసతి గృహం 2009 వ సంవత్సరంలో ప్రారంభించారని, పట్టణంలో ఉన్న వసతి గృహాన్ని అలంపూర్ నుండి నుంచి అయిజ కు తరలించుకు పోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తుండడాన్ని తప్పుబట్టారు. హాస్టల్లో తరలించక పోవడం వల్ల ఇక్కడి ప్రాంత విద్యార్థి, విద్యార్థినులు చదువుకు దూరమవుతారని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు చదువుకు దూరమవుతారని, హాస్టల్ తరలింపు పై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వసతి గృహాలను తరలింపును నిలిపివేయాలని, నూతన విద్యార్థి, విద్యార్థినులకు అడ్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు కళాశాల నుంచి విద్యార్థి విద్యార్థినులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ నరసింహ, నాయకులు కె.అయ్యప్ప, సిద్దయ్య, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ మరమ్మతులకు నిధులు కేటాయించాలి : కేవీపీఎస్



నవ తెలంగాణ - అలంపూర్

జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్లో మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించి మంజూరు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. శనివారం కేవీపీ ఎస్ ఆధ్వర్యంలో నాయకులు అలంపూర్ పట్టణ ంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సంద ర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ జిల్లాలో వసతి గృహాల మరమ్మతుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలంపూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యా ర్థులకు మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్న వాటికి నల్లాలు, తలుపులు లేవని అన్నారు. వర్షం కురిస్తే గదుల పైకప్పు కారుతున్నాయని, జిల్లాలో అనేక హాస్టళ్లకు ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, స్నానపు గదులు, ఆటస్థలం, సొంతభవనాలు లేవని వాటికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో 29 ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లు ఉన్నాయని, జిల్లాలో ఐదు హాస్టళ్లలో వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నా యని, వాటిని తక్షణమే భర్తీ చేయాలని, వార్డెన్ పోస్టు ఖాళీగా ఉండడంతో ఇన్చార్జిలతో కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై జిల్లా అధికారులు స్పందించి తక్షణమే పరిష్కరిం చాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ అలంపూర్ మండల అధ్య క్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ఫోలిక్ యాసిడ్ మాత్రాలపై అవగాహన



ఊట్కూర్ : కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి ఆదేశాల మేరకు.. మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం డాక్టర్ భవాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానీ మాట్లాడుతూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ప్రతి గురువారం పాఠశాల ల విద్యార్థులకు 10 సంవత్సరాలనుండి 19 సంవ త్సరాల వయసుగల ప్రతి ఒక్కరికీ ఒక మాత్ర మింగించడం ద్వారా ఈ విధంగా 52 వారాలపాటు ప్రతి గురువారం ఒక మాత్ర ఇప్పించిన విద్యా ర్థులకు రక్తహీనత నుంచి కాపాడిన వాళ్ళమవుతామని పేర్కొన్నారు . అనంతరం డాక్టర్ వినోద్ ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ అవగా హన కల్పించారు. మాత్రలు మింగడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండ వని ఒకవేళ వచ్చినా కూడా కడుపునొప్పి, వికారము ,వాంతులు తదితర తాత్కాలికంగా ఉంటుందని వెంబడే తగ్గిపోవడం జరుగుతుందని సూచించారు. ఎంపీడీవో ధనంజయగౌడ్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందించి ప్రతి విద్యార్థి ఐరన్ మాత్రలను తప్పనిసరిగా తీసుకునే విధంగా ఉపాధ్యాయులు ఆరోగ్యశాఖకు ముఖ్యంగా ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు సమన్వయం అందించ వలసిందిగా సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓతోపాటు పాఠ శాల ఉపాధ్యాయులు ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు, సురేష్ పాల్గొన్నారు.